RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
శుక్రవారం , సెప్టెంబర్ 18 , 2026

అన్నారుగూడెంలో ఘనంగా పోషణ మాసోత్సవాలు








తల్లాడ, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):
తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామపంచాయతీలో పోషణ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తక్కువ ఖర్చుతో అధిక పోషక విలువలు కలిగిన ఆహారం, ప్రోటీన్లు, విటమిన్లు, కాల్షియం, మినరల్స్ ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. పెరటి తోటల పెంపకం, ఆకుకూరలు, కాయగూరల వినియోగంపై వివరించారు. పోషణ ప్రతిజ్ఞతో పాటు ఫుడ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి, గర్భిణులకు శ్రీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీఓ నిర్మలజ్యోతి, ఏసీడీపీఓ పద్మావతి, సూపర్‌వైజర్లు, సర్పంచ్ జి. ప్రభాకర్‌రావు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పాము కాటుతో యువతికి తృటిలో తప్పిన ప్రమాదం

టేకులపల్లి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):



మండలంలోని కొప్పురాయి గ్రామానికి చెందిన గోగ్గల సౌజన్య బుధవారం రాత్రి పాము కాటుకు గురైంది. కుటుంబ సభ్యులు వెంటనే ముత్యాలంపాడు ప్రభుత్వ ఆస్పత్రికి, అనంతరం కొత్తగూడెం ఏరియా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు సకాలంలో చికిత్స అందించడంతో ప్రమాదం తప్పింది. పాములు సంచరించే ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పాము కాటుకు గురైతే ఆలస్యం చేయకుండా ఆస్పత్రికి తరలించాలని డాక్టర్ కంచర్ల వెంకటేష్ సూచించారు.

టేకులపల్లిలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



టేకులపల్లి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):
టేకులపల్లి మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో శ్రీ భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మంతోజు పవన్‌కుమార్ చార్యులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వ బ్రాహ్మణులు మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడు ప్రపంచ తొలి వాస్తుశిల్పి, సృష్టికర్తగా ప్రసిద్ధి చెందారని తెలిపారు. కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికీ ఆయన ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. జయంతి వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దీంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణులు తౌడోజు భిక్షమయ్య, ధర్మపురి శ్రీనివాసచారి, చంద్రగిరి రాధాకృష్ణ, కట్టుకోజ్వల సురేష్, వజ్రాల పరిపూర్ణచారి, చిలకమర్రి రామకృష్ణ, భోరోజు భిక్షమయ్య, బొడ్డుపల్లి బ్రహ్మచారి, వజ్రాల బ్రహ్మయ్య, నోముల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను కోల్పోయిన బాలుడికి ఆర్థిక సాయం



టేకులపల్లి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):
టేకులపల్లి మండల కేంద్రంలోని ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ పరామర్శించారు. తల్లిదండ్రులను కోల్పోయి కష్టాల్లో ఉన్న శ్రీను కుమారుడిని ఆత్మీయంగా పలకరించి ధైర్యం చెప్పారు. బాలుడికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించి, బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. భవిష్యత్తులో అవసరమైన సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం చంద్రు తండా గ్రామపంచాయతీకి చెందిన బిక్కులాల్ కుమారుడు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని కోరం సురేందర్ పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రోళ్లపాడులో న్యాయ సేవలపై అవగాహన



ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్

టేకులపల్లి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):
న్యాయ సేవలను ప్రజలకు చేరువ చేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న నాల్సా 60 డేస్ మెగా ఔట్రీచ్ డ్రైవ్‌లో భాగంగా టేకులపల్లి మండలం రోళ్లపాడు గ్రామంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎం. రాజేందర్ గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా న్యాయ సహాయం పొందలేని వారికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. గ్రామంలోని విలేజ్ లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



మహిళలు, పిల్లలు, వృద్ధులు, పేదలు, అణగారిన వర్గాలు తమ హక్కులపై అవగాహన పెంచుకోవాలని కోరారు. లోక్ అదాలత్, ఉచిత న్యాయ సహాయం తదితర సేవలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి, సర్పంచ్ కోడెం రాఘవమ్మ, గ్రామ కార్యదర్శి బెజ్జంకి రాజు, పారా లీగల్ వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా 70వ మండల స్థాయి ఎస్‌జీఎఫ్ పాఠశాల క్రీడోత్సవాలు



టేకులపల్లి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):
టేకులపల్లి మండల కేంద్రంలో 70వ మండల స్థాయి ఎస్‌జీఎఫ్ పాఠశాల క్రీడోత్సవాలు గురువారం ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. టేకులపల్లి గ్రామ సర్పంచ్ బోడ బాలు నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో తదితర క్రీడల్లో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు



క్రమశిక్షణ, సహకారం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. గెలుపోటముల కంటే క్రీడా స్ఫూర్తి, నియమాలను పాటించడం, ప్రత్యర్థిని గౌరవించడం ముఖ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ మండల స్కూల్ గేమ్స్ కన్వీనర్, జీహెచ్ఎం మోహన్‌రావు, ఎంఈఓ జగన్, పీఈటీలు శేఖర్‌రావు, బి. మంగీలాల్, సీతాదేవి, మోతీలాల్, మదన్, శంకర్, ఊక్ల, గోలియాతండా సర్పంచ్ నాకా తదితరులు పాల్గొన్నారు. మండల స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో విద్యార్థులుప్రతిభ చాటాలని ఆకాంక్షించారు.

బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



టేకులపల్లి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):
తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా టేకులపల్లి మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు తేజావత్ శంభునాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బోడ పుణ్యానాయక్, గిరిజన మోర్చా జిల్లా నాయకుడు భూక్య రవి రాథోడ్ పాల్గొని సెప్టెంబర్ 17 చారిత్రక ప్రాధాన్యతను వివరించారు.
నిజాం పాలన, రజాకారుల దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన పోరాటం, 1948లో హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని వారు స్మరించుకున్నారు. అనంతరం టేకులపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో బ్రెడ్, పాలు, పండ్లు పంపిణీ చేశారు.
కార్యక్రమంలో బీజేపీ నాయకులు ధరావత్ ద్రావసింగ్, భూక్య రవి రాథోడ్, బోడ గంగ, బాదావత్ సురేష్, బానోత్ వినోద్‌కుమార్, చిక్క వెంకటేశ్వర్లు, బానోత్ రాజునాయక్, నెల్లూరి సత్యం, అప్పారావు, జజ్జరా వెంకటేశ్వర్లు, ధరావత్ బాలకిసాన్, కైలాస్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారానికి ఏఐకేఎస్ మహాసభలు వేదిక

- మహాసభలను విజయవంతం చేయాలి: రైతు సంఘం రాష్ట్ర నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య

అశ్వారావుపేట, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):
రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించేందుకు అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభలు వేదిక కానున్నాయని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కొక్కెరపాటి పుల్లయ్య అన్నారు. మహాసభల నేపథ్యంలో అశ్వారావుపేట మండలం వినాయకపురంలో రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షుడు గడ్డం సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏఐకేఎస్ 36వ జాతీయ మహాసభలకు సూచికగా 36 సంఘ జెండాలను జిల్లా అధ్యక్షుడు అన్నవరం సత్యనారాయణ, కొక్కెర పాటి పుల్లయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ 2026 నవంబర్ 15 నుంచి 18 వరకు నల్ల గొండలో జాతీయ మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నవంబర్ 15న లక్ష మంది రైతులతో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించనున్నామని, దేశవ్యాప్తంగా సుమారు 1,500 మంది రైతు ఉద్యమ ప్రతినిధులు హాజరు కానున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ రైతు విధానాలు, వ్యవసాయ రంగ కార్పొరేటీకరణ, విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఏఐకేఎస్ పోరాటాలు కొనసాగిస్తోందని పుల్లయ్య తెలిపారు. పంటలకు మద్దతు ధరల హామీ చట్టం,



పోడు భూములకు పట్టాలు, కౌలు రైతులకు న్యాయం, పంట రుణాలు, రుణమాఫీ, నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సరఫరా, పెండింగ్ రైతు భరోసా నిధుల విడుదల కోసం ఉద్యమాలు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.
నల్లగొండ జిల్లాలో ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు పూర్తి చేయడం, డిండి ఎత్తిపోతల పథకం ద్వారా దేవరకొండ, మునుగోడు ప్రాంతాలకు సాగునీరు అందించడం, సాగునీటి ప్రాజెక్టుల ఆధునీకరణ, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు పరిహారం, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం తదితర అంశాలపై పోరాటాలు చేపడుతున్నట్లు తెలిపారు. మహాసభలను విజయవంతం చేసేందుకు రైతులు, రైతు శ్రేయోభిలాషులు ఆర్థిక, హార్థిక సహకారం అందించాలని కోరారు.కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు చిరంజీవి, రైతు సంఘం జిల్లా నాయకురాలు శాంతి, మండల కార్యదర్శి సీసం రాంబాబు, ముల్లగిరి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ రిజర్వేషన్ల పెంపుపై కేసీఆర్‌కు పాలాభిషేకం

టేకులపల్లి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):
ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా టేకులపల్లి మండలంలోని 36 గ్రామపంచాయతీల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బానోత్ హరిప్రియ ఆదేశాల మేరకు, మండల అధ్యక్షుడు వరప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో ఎస్టీ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పాల్గొన్నారు. రిజర్వేషన్ల పెంపుతో గిరిజన యువతకు విద్య, ఉద్యోగాల్లో మరిన్ని అవకాశాలు లభించాయని నాయకులు పేర్కొంటూ కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



అశ్వారావుపేట, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేట మున్సిపాలిటీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జూపల్లి శశికళ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ కోసం త్యాగాలు చేసిన మహనీయుల సేవలను స్మరించుకోవాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ పట్టణ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కమిషనర్ తూడి దిలీప్‌రెడ్డి, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్‌బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకపల్లి వీరభద్రరావు, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

ఖమ్మం, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ఖమ్మం బ్యూరో):
తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రజా స్వామ్య విలువలు, హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థులు, యువతలో చరిత్ర, రాజ్యాంగంపై అవగాహన కల్పించడంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి పి. పద్మజ, సిబ్బంది, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



దాడి కేసులో నిందితుడికి 1.4 ఏళ్ల జైలు

అశ్వారావుపేట, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):
అశ్వారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో 2018లో నమోదైన దాడి కేసులో నిందితుడు దంతెనపల్లి రాంబాబుకు దమ్మపేట జేఎఫ్‌సీఎం కోర్టు 1 సంవత్సరం 4 నెలల జైలు శిక్షతో పాటు రూ.3,500 జరిమానా విధించింది. వినాయకపురంలో పాలు, పెరుగు విక్రయిస్తున్న కలపాల నరేష్‌పై కర్రతో దాడి చేసిన ఘటనపై కేసు నమోదైంది. సీఐ/ఎస్ఐ వి. వెంకటేశ్వర్ దర్యాప్తు చేపట్టగా, న్యాయమూర్తి బి. భవాని తీర్పు వెలువరించారు. కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులను ఉన్నతాధికారులు అభినందించారు.

వ్యవసాయ కళాశాలలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



అశ్వారావుపేట, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):
అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఓఎస్ఏ సంయుక్త ఆధ్వర్యంలో ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అసోసియేట్ డీన్ డా. జె. హేమంత్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, విద్యార్థులు బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ఆయన సూచించారు. సుస్థిర వ్యవసాయ పద్ధతులతో వ్యవసాయ రంగ అభివృద్ధికి విద్యార్థులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

తల్లాడ, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):
ప్రధాని నరేంద్ర మోదీ 76వ జన్మదిన వేడుకలను తల్లాడ బీజేపీ మండల అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శివాలయంలో మోదీ పేరుతో ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించారు. అనంతరం పలు గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాని మోదీకి గణనాథుడి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చల్ల నాగులు, ప్రధాన కార్యదర్శి లు రాయల రమేష్, పెరిక కిరణ్, మండల ఉపాధ్యక్షురాలు వేము రజిత, జిల్లా కౌన్సిల్ మెంబర్ శారద, మాజీ కిషన్ మోర్చా అధ్యక్షులు రామారావు, ఉపాధ్యక్షులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
శుక్రవారం , సెప్టెంబర్ 18 , 2026

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



టేకులపల్లి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో శ్రీ భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మంతోజు పవన్‌కుమార్ చార్యులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వ బ్రాహ్మణులు మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడు ప్రపంచ తొలి వాస్తుశిల్పి, సృష్టికర్తగా ప్రసిద్ధి చెందారని తెలిపారు. కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికీ ఆయన ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తౌడోజు భిక్షమయ్య, ధర్మపురి శ్రీనివాసచారి, చంద్రగిరి రాధాకృష్ణ, కట్టకోజ్వల సురేష్, వజ్రాల పరిపూర్ణచారి, చిలకమర్రి రామకృష్ణ, భౌరోజు భిక్షమయ్య, బొడ్డుపల్లి బ్రహ్మచారి, వజ్రాల బ్రహ్మయ్య, సోముల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ ధ్యేయం

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





కూసుమంచి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి ఖమ్మం బ్యూరో):
పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం కూసుమంచిలోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు నివాస స్థలాల పట్టాలు, రెండు పడక గదుల ఇళ్ల పత్రాలు, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 173 మంది లబ్ధిదారులకు రూ.50.86 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. మల్లెపల్లి గ్రామంలో 16 మంది లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇళ్లను, మునిగేపల్లి గ్రామంలో 12 మందికి నివాస స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. పేదల భద్రత, భరోసానే లక్ష్యంగా ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే మొదటి విడతలో 4.5 లక్షలు, రెండో విడతలో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, పాలేరు నియోజకవర్గంలోని అర్హులైన పేదలందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో అసంపూర్తిగా నిలిచిపోయిన ఇళ్లను పూర్తి చేసేందుకు రూ.1,100 కోట్లు వెచ్చించామని తెలిపారు. పేదల కోసం గతంలో సేకరించిన, ప్రస్తుతం ఆక్రమణలకు గురైన నివాస స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకుని అర్హులకు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అంతకుముందు తిరుమలాయపాలెం మండలం మేడిదేపల్లిలో రూ.2.20 కోట్ల వ్యయంతో మేడిదేపల్లి ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి బీరోల్ ఆర్‌అండ్‌బీ రోడ్డు వరకు నిర్మించనున్న బీటీ రహదారి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, తహసీల్దార్ సైదులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు



తల్లాడ, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):
తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామపంచాయతీలో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ కోడూరి ఉమాదేవి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో వీఐడీసీ చైర్మన్ కోడూరి వీరకృష్ణ, వార్డు సభ్యులు, పంచాయతీ అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వివేకవర్ధని కళాశాలలో సైబర్ సెక్యూరిటీ శిక్షణ ముగింపు

ఏఐ, మెషిన్ లెర్నింగ్‌పై విద్యార్థులకు అవగాహన



కొత్తగూడెం, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):
కొత్తగూడెంలోని వివేకవర్ధని డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీపై నిర్వహించిన 12 రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. శిక్షణలో విద్యార్థులకు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలు, వాటి వినియోగం, డిజిటల్ భద్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్. సతీష్ శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులను అభినందించారు. శిక్షణ ద్వారా పొందిన జ్ఞానం, నైపుణ్యాలను భవిష్యత్ కెరీర్‌లో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ బి. ఉమామహేశ్వరి విద్యార్థుల చురుకైన భాగస్వామ్యాన్ని అభినందిస్తూ సాంకేతిక, వృత్తిపరమైన నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని సూచించారు. కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ ఎం. ప్రణవ్ శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేశారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఉద్యోగ, కెరీర్ అవకాశాలకు సిద్ధం కావాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన నిర్వాహకులను కళాశాల యాజమాన్యం అభినందించింది.

మోదీ 76వ జన్మదినం సందర్భంగా సత్యసాయి ఆశ్రమంలో సేవా కార్యక్రమం



కొత్తగూడెం, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి)
భారతీయ జనతా పార్టీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్ ఆధ్వర్యంలో గౌరవ నీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినం సందర్భంగా గురువారం సత్యసాయి ఆశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశ్రమంలోని వారికి పండ్ల పంపిణీ చేసి, అనంతరం ఆశీర్వాద దీపం వెలిగించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి ఆయురారోగ్యాలు, సంపూర్ణ ఆరోగ్యం, దీర్ఘాయుష్షు కలగాలని ప్రార్థించారు.దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న కృషికి గుర్తుగా ఆయన జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తున్నామని శీలం విద్యాసాగర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు చంద్రగిరి రమేష్, కళ్యాణ్ కర్ రాజశేఖర్, జిల్లా సీనియర్ నాయకులు సోముల రమేష్, కనుకుంట్ల రాజమొగిలి, శ్రీనివాస్, రాయుడు నాగేశ్వరరావు, కొత్తూరు శ్రీనివాస్, కొయ్యడ శ్రీనివాస్ మహిళా నాయకులు బొండుగుల యామిని, గూడా విజయ భూక్యా పూర్ణ, నిదానపల్లి అలివేలు, హాసిని, పట్టణ నాయకులు భాస్కర్ గౌడ్, గిరి,రవి కార్యకర్తలు మోడీ అభిమానులు పాల్గొన్నారు.

చెక్కు బౌన్స్ కేసులో నిందితుడికి విముక్తి

కొత్తగూడెం, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి)
కొత్తగూడెం రెండో అదనపు ప్రథమ శ్రేణి న్యాయస్థానంలో విచారణ జరిగిన చెక్కు బౌన్స్ కేసులో నిందితుడికి అనుకూలంగా తీర్పు వెలువడింది. ఫిర్యాదుదారు తనకు రావాల్సిన మొత్తానికి నిం దితుడు ఇచ్చిన చెక్కు నగదు లేకపోవడంతో తిరస్కరణకు గురై దంటూ కేసు దాఖలు చేశారు. నిందితుడి తరఫున సీనియర్ న్యాయవాది పాల రాజశేఖర్ వాదనలు వినిపిస్తూ, ఆరోపణలు సందేహాతీతంగా నిరూపితం కాలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు, సాక్ష్యాలు పరిశీలించిన న్యాయస్థానం సెప్టెంబర్ 17న నిందితుడిని నిర్దోషిగా ప్రకటిస్తూ విముక్తి కల్పించింది. జూనియర్ న్యాయవాది పి. ఇందిరా ప్రియదర్శిని న్యాయ సహకారం అందించారు.

మతపరమైన పోరాటంగా చిత్రీకరించడం చారిత్రక వక్రీకరణ

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరం సత్యనారాయణ





అశ్వారావుపేట, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ--ముస్లిం పోరాటంగా చిత్రీకరించడం చారిత్రక వాస్తవాలను వక్రీకరించడమేనని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరం సత్యనారాయణ అన్నారు. అశ్వారావుపేట మండలం వినాయకపురంలో గురువారం నిర్వహించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజాం పాలన కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో భూస్వాములు, జాగీర్దార్లు, దేశ్‌ముఖ్‌ల ఆధిపత్యం కొనసాగిందని, అధిక కౌలు వసూళ్లు, వెట్టిచాకిరీ, భూమిపై హక్కుల నిరాకరణతో రైతులు దోపిడీకి గురయ్యారని తెలిపారు. ఈ దోపిడీకి వ్యతిరేకంగా రైతులు సంఘటితమై సాగించిన ఉద్యమమే క్రమంగా సాయుధ రైతాంగ పోరాటంగా రూపుదిద్దుకుందని వివరించారు. వెట్టిచాకిరీ నిర్మూలన, సాగు చేసే రైతుకు భూమిపై హక్కు, భూస్వామ్య ఆధిపత్యానికి ముగింపు, సామాజిక గౌరవం వంటి అంశాలు పోరాటంలో ప్రధానంగా ఉన్నాయని పేర్కొన్నారు. దళితులు, ఆదివాసీలు, పేద రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. తెలంగాణ రైతాంగ పోరాటాన్ని మత ఘర్షణగా కాకుండా భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా సాగిన ప్రజా ఉద్యమంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు.

మండల అధ్యక్షుడు గడ్డం సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు చిరంజీవి, రైతు సంఘం జిల్లా నాయకురాలు శాంతి, మండల నాయకులు సీసం రాంబాబు, ముల్లగిరి గంగరాజు, కలపాల భద్రం, తగరం రాంబాబు, చొక్కా సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం : కొత్వాల

పాల్వంచ, సెప్టెంబర్ 18 (తెలంగాణ వాణి):
ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయం ఎదుట సొసైటీ అధ్యక్షులు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్, సన్నధాన్యానికి బోనస్, ధాన్యం కొనుగోలు కేంద్రాలతో రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.
కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు బుడగం రామ్మోహన్‌రావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, జరబన సీతారాంబాబు, భూక్యా కిషన్, సీఈఓ జి.లక్ష్మీనారాయణ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



శ్రీనగర్ ఐదో వీధిలో ఘనంగా లక్ష్మీ గణపతి అన్నదానం



లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):
మండల పరిధిలోని శ్రీనగర్ ఐదో వీధిలో ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ గణపతి మండపంలో ప్రత్యేక పూజలతో పాటు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గురువారం ప్రముఖ వ్యాపారవేత్త, వసుంధర టెక్స్‌టైల్స్ అధినేత, తాటిపల్లి గ్రూప్స్ చైర్మన్ తాటిపల్లి శంకర్‌బాబు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మండపంలో నిత్య అన్నదానం నిర్వహించడం అభినందనీయమని, కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్, కమిటీ సభ్యులు అన్నవరపు విద్యాసాగర్, ఫారెస్ట్ వెంకటేశ్వరరావు, కిషన్‌రావు, వట్టికొండ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

వాగులో పడి ఆటో డ్రైవర్ మృతి



కొత్తగూడెం, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):
మొర్రెడు వాగులో పడి ఆటో డ్రైవర్ ఎండీ దస్తగిరి పాషా (42) మృతి చెందిన ఘటన గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పాత కొత్తగూడెంకు చెందిన దస్తగిరి ఈ నెల 13న కుమారుడితో కలిసి డంపింగ్ యార్డు వద్దకు వెళ్లిన అనంతరం అదృశ్యమయ్యాడు. మొర్రెడు వాగులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం ఉన్నట్లు స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దస్తగిరిగా గుర్తించారు. కుటుంబ సభ్యుల సమక్షంలో పంచనామా, పోస్టుమార్టం నిర్వహించారు. మృతుడి కుమారుడు షారుక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎం. కరుణాకర్ తెలిపారు.

యాదాద్రికి ఒడిశా నైనీ బొగ్గు సరఫరా పెంపుపై సింగరేణి ఫోకస్

- రోజుకు 10 వేల నుంచి 14 వేల టన్నుల రవాణా లక్ష్యంగా చర్యలు
- సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి కీలక ఆదేశాలు
- అంగూల్ జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని రవాణా మరింత పెంచాలని సూచన



కొత్తగూడెం సింగరేణి సెప్టెంబర్ 8 తెలంగాణ వాణి)
ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణలో అన్ని థర్మల్ కేంద్రాలకు బొగ్గు సరఫరా పెంచేందుకు వీలుగా బొగ్గు ఉత్పత్తిని పెంచాలని సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి సింగరేణి ఏరియా జీఎంలను ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్రంలో అతిపెద్ద జెన్ కో థర్మల్ విద్యుత్ ప్లాంట్ అయిన యాదాద్రికి ఒడిశాలోని నైనీ నుంచి బొగ్గు సరఫరాను మరింతగా పెంచాలన్నారు. ప్రస్తుతం నైనీ నుంచి రోజుకు సగటున సుమారు 2,100 టన్నుల బొగ్గు రవాణా జరుగుతుండగా, దీనిని దశలవారీగా రోజుకు 10 వేల నుంచి 14 వేల టన్నుల స్థాయికి పెంచేందుకు అన్ని చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ ఇంధన అవసరాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరాను మరింత పెంచేలా చూడాలన్నారు. గురువారం మధ్యాహ్నం సింగరేణి డైరెక్టర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) ఒడిశాలోని నైనీ ఏరియా జీఎంతో బొగ్గు ఉత్పత్తి, నిల్వలు, రవాణా పరిస్థితులపై సీఎండీ కూలంకషంగా సమీక్షించారు.
ముఖ్యంగా యాదాద్రి విద్యుత్ కేంద్రానికి నైనీ బొగ్గు సరఫరా పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని, రవాణా ప్రక్రియలో ఎదురవుతున్న అవరోధాలను గుర్తించి వాటిని తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. నైనీ గని వద్ద రవాణాకు అవసరమైన మేర బొగ్గు నిల్వలు అందుబాటులో ఉన్నాయని నైనీ జీఎం బైద్య సీఎండీకి వివరించారు. స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం రాత్రి వేళల్లో లారీల ద్వారా బొగ్గును రైల్వే సైడింగ్‌లకు తరలిస్తున్నట్లు జీఎం తెలిపారు. దీనిపై స్పందించిన సీఎండీ, అందుబాటులో ఉన్న బొగ్గును సాధ్యమైనంత వేగంగా రైల్వే సైడింగ్‌లకు తరలించేందుకు లారీల సంఖ్యను పెంచాలని సూచించారు. ఈ విషయంలో రాష్ట్ర జెన్ కో తో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం ఉన్న రవాణా ఏర్పాట్లు సరిపోని పక్షంలో అవసరమైన మేరకు కొత్త రవాణా కాంట్రాక్టులను ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.
బొగ్గు రవాణాను రోజుకు 10 వేల నుంచి 14 వేల టన్నుల స్థాయికి తీసుకెళ్లేందుకు అవసరమైన అన్ని ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని సీఎండీ సూచించారు. ముఖ్యంగా ఒడిశా అంగూల్ జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని, రోడ్డు మార్గంలో బొగ్గు తరలింపునకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. రైల్వే సైడింగ్ వద్ద రైల్వే రేకులను అందుబాటులో ఉండేలా చూడటం తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని ఈడీ (కోల్ మూవ్‌మెంట్)కు సూచించారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి నైనీ నుంచి సరఫరాను పెంచేందుకు సంబంధిత విభాగాలన్నీ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత ఏర్పడకుండా చూడటంలో ప్రతీ ఒక్కరూ పూర్తి అప్రమత్తంగా ఉండాలన్నారు.
సమావేశంలో డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు (పీ అండ్ పీ), గౌతమ్ పోట్రు (పర్సనల్, ఫైనాన్స్), ఈడీ(కోల్ మూవ్ మెంట్) బి.వెంకన్న, జీఎం (కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శుక్రవారం , సెప్టెంబర్ 18 , 2026

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు : మేయర్ మూడ్ గణేష్



కొత్తగూడెం, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి)
విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని నగర మేయర్ మూడ్ గణేష్ హెచ్చరించారు. గురువారం ఉదయం కొత్తగూడెం కార్పొరేషన్ కొత్తగూడెం డివిజన్ అటెండెన్స్ పాయింట్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు ప్రతిరోజూ విధిగా హాజరు కావాలని, సమయపాలన పాటించాలని సూచించారు. పారిశుధ్యంపై వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు.సంబంధిత జవాన్లు పని వేళల్లో క్షేత్రస్థాయిలో కార్పొరేటర్లు, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కార్మికుల సంక్షేమంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, జవాన్లు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

సింగరేణి లాభాలు వెంటనే ప్రకటించి కార్మికులకు లాభాల వాటా బోనస్ చెల్లించాలి

- కొత్తగూడెం ఏరియాలో సర్ఫేస్ కౌన్సిలింగ్ వెంటనే నిర్వహించాలి
- బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్







కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి)
భగవాన్ విశ్వకర్మ జయంతి సందర్భంగా భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ కార్మిక దినోత్సవం కార్యక్రమాల్లో భాగంగా సింగరేణి వ్యాప్తంగా భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం కొత్తగూడెం ఏరియాలోని పీవీకే--5 ఇంక్లైన్, కార్పొరేట్ సెంట్రల్ వర్క్‌షాప్లోని బి ఎం ఎస్ కార్యాలయం వద్ద కార్యక్రమాలు నిర్వహించారు. పీవీకే--5 ఇంక్లైన్ వద్ద ధారావత్ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బి ఎం ఎస్ అనుబంధ ఏ బి కే ఎం ఎస్ జాతీయ కార్యదర్శి పి. మాధవ నాయక్ మాట్లాడారు. కార్మికుల శ్రమ, నైపుణ్యం, సాంకేతిక సామర్థ్యానికి ప్రతీక అయిన భగవాన్ విశ్వకర్మను స్మరించుకోవడం గర్వకారణమన్నారు. జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా సింగరేణి కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అంతేగాక సింగరేణి సంస్థకు 2025 -26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వాస్తవ లాభాలను యాజమాన్యం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే వచ్చిన లాభాలను కార్మికులకు లాభాల వాటా బోనస్ చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, కొత్తగూడెం ఏరియాలో సర్ఫేస్ ఉద్యోగాల కోసం ఇప్పటికే జారీ చేసిన కౌన్సిలింగ్ సర్క్యులర్ ప్రకారం వెంటనే కౌన్సిలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ప్రక్రియ నిలిచిపోవడం కార్మికులకు అన్యాయం చేయడమేనని పేర్కొన్నారు.సింగరేణి సంస్థలో పెరుగుతున్న రాజకీయ జోక్యం సంస్థ పరిపాలన, ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతోందని మాధవ నాయక్ వ్యాఖ్యానించారు. సింగరేణి ఆర్థికంగా బలపడేందుకు రాజకీయ జోక్యం తగ్గించి, సంస్థ వాటాల పునర్వ్యవస్థీకరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కార్మికులు లాభాల వాటా బోనస్ వెంటనే చెల్లించాలి, సర్ఫేస్ కౌన్సిలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు టి.ఎస్. పవన్ కుమార్, జి.వి. కృష్ణారెడ్డి, మొగిలిపాక రవి, బి. రాంసింగ్, శైలేష్ కిరణ్, గంధం సతీష్, బి. రాజేష్, ఆత్రేయ, సుధాకర్, దినేష్, బి. భీమ, భూపతి రాజు, వీర కుమార్, సంగం చందర్, నాగప్రసాద్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం : కొత్వాల



పాల్వంచ, సెప్టెంబర్ 18 (తెలంగాణ వాణి):
ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పాల్వంచ కో–ఆపరేటివ్ సొసైటీ కార్యాలయం ఎదుట సొసైటీ అధ్యక్షులు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్, సన్నధాన్యానికి బోనస్, ధాన్యం కొనుగోలు కేంద్రాలతో రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు బుడగం రామ్మోహన్‌రావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, జరబన సీతారాంబాబు, భూక్యా కిషన్, సీఈఓ జి.లక్ష్మీనారాయణ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తే ఊరుకోం

- 24 లక్షల ఎకరాల భూపంపిణీ చేసిన ఘనత కమ్యూనిస్టులదే
- అమరవీరుల ఆశయ సాధనకు పునరంకితం కావాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా





కొత్తగూడెం, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి)
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను మత రంగు పులిమి వక్రీకరించే మతోన్మాద శక్తుల కుట్రలను తిప్పికొట్టాలని, తెలంగాణ అమరుల నిజమైన త్యాగాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని 'శేషగిరి భవన్' జిల్లా కార్యాలయంలో గురువారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభ, తెలంగాణ విలీన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17ను ప్రభుత్వాలు అధికారికంగా తెలంగాణ విలీన దినోత్సవంగా ప్రకటించాలని, భావితరాలకు తెలిసేలా చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. నిజాం నిరంకుశ పాలనపై, భూస్వాముల వెట్టిచాకిరీ, దోపిడీకి వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటానికి కమ్యూనిస్టు పార్టీయే ముందుండి నాయకత్వం వహించిందని స్పష్టం చేశారు. దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ, షేక్ బందగీ, రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మఖ్దూం మొహియుద్దీన్ వంటి వీరుల నాయకత్వంలో 4,500 మంది ప్రాణాలర్పించి తెలంగాణను విముక్తి చేశారని గుర్తుచేశారు. ఈ మహత్తర పోరాటం ద్వారా 10 లక్షల ఎకరాలు, తదనంతర ఉద్యమాలతో కలిపి మొత్తం 24 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర ఒక్క ఎర్రజెండాకే దక్కుతుందని కొనియాడారు. స్వాతంత్ర్య, సాయుధ పోరాటాల్లో బీజేపీ, ఆర్ఎస్ఎస్ శక్తుల పాత్ర ఏమాత్రం లేదని, నాడు క్షమాభిక్షలు కోరిన వారు నేడు దేశభక్తి గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి, ప్రజాస్వామ్య పరిరక్షణకు కమ్యూనిస్టులు ఎల్లప్పుడూ పునరంకితమై పోరాడతారని ఆయన పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న అమరవీరుల కుటుంబాలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. పట్టణానికి చెందిన దూడల బుచ్చయ్య అమరవీరుడు దొడ్డి కొమరయ్య వేషధారణతో హాజరై కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కంచర్ల జమలయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, గనిగళ్ల వీరాస్వామి, కందుల భాస్కర్, వాసిరెడ్డి మురళి, మువ్వ వెంకటేశ్వరరావు, భూక్యా దస్రు, ఎస్.కె. ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు దీటి లక్ష్మీపతి, కొమారి హన్మంతరావు, భూక్య శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, జక్కుల రాములు, దారా శ్రీనివాస్, పేరాల శ్రీనివాస్, రమణమూర్తి, సప్క నాగేశ్వరరావు, యూసుఫ్, ధర్మరాజు, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, గోపికృష్ణ, షాహీన్, పైడిపల్లి లక్ష్మి, కైసర్, కార్పొరేటర్లు బోయిన విజయ్ కుమార్, దుర్గయ్య, పొలమూరి ధనలక్ష్మి, కూరపాటి సుధాకర్, బండి నర్సింహా, దాసరి శ్రీనివాస్, సత్యనారాయణాచారి, సపావట్ రవి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

సొసైటీలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



చుంచుపల్లి, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి)
మండలంలోని నందతండ గ్రామపంచాయతీ పరిధిలో గల సొసైటీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిజాం, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం జరిగిందని, 4500 మంది అమరులయ్యారని, సెప్టెంబర్ 17న భారత సైన్యం హైదరాబాద్ ను విముక్తి చేసిందని తెలిపారు. సోనియా గాంధీ చొరవతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బండి అమృతరావు, పోటు వెంకటేశ్వరరావు, తిట్ల విజయకుమారి, క్లస్టర్ సూపర్ వైజర్ వనమా సురేష్, సీఈవో నడికట్టు వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాడికల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- ముగ్గురు దుర్మరణం, ఇద్దరికీ తీవ్ర గాయాలు





శంకరపట్నం, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి)
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల గ్రామ శివారులోని నాలుగు వరదల జాతీయ రహదారిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ముగ్గురు దుర్మరణం చెందగా ఇద్దరు తీవ్ర గాయాల పాలయ్యారు. వివరాల్లోకి వెళితే తాడికల్ గ్రామ శివారులో జాతీయ రహదారిపై హుజరాబాద్ వైపు వెళుతూ బ్రేక్ డౌన్‌తో ఆగి ఉన్న లారీని కరీంనగర్ నుండి వరంగల్ వైపు వెళుతున్న కారు ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు వ్యక్తులలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించగా మరో ఇద్దరు తీవ్ర గాయాల పాలయ్యారు. గాయపడ్డ వ్యక్తులను చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. మృతులు విశ్వేశ్వరరావు, సుధాకర్, ప్రవీణ్, గాయపడ్డవారు ప్రవీణ్ మురళీలు పోలీసులు తెలుసుకున్నారు. వీరంతా విశ్వేశ్వరరావు సుధాకర్ నిజామాబాద్ జిల్లా చెందినవారుగా, విద్యుత్ శాఖ ఉద్యోగులని తెలుస్తోంది. సంఘటన స్థలాన్ని హుజరాబాద్ ఏసిపి మాధవి, రూరల్ సీఐ శ్రీనివాస్, స్థానిక ఎస్సై కే శేఖర్ సందర్శించి, ట్రాఫిక్ క్లియరెన్స్ చేసి వివరాలను సేకరిస్తున్నారు. వీరంతా నిజామాబాద్ జిల్లా డిప్పల్లి మండలం యానంపల్లి 400 కేవీ సబ్ స్టేషన్ విద్యుత్ శాఖ ఉద్యోగులు. వీరిలో విశ్వేశ్వరరావు వరంగల్ పట్టణానికి చెందినవాడు, ప్రభు (జేఎల్ఎం) నిజామాబాద్ సుధాకర్ డిచ్పల్లి మండలం నడిపల్లె, గాయపడ్డ వారిలో మురళి (జేఎల్ఎం) ఆర్మూర్, ప్రవీణ్ (జేఎల్ఎం) నిజామాబాద్. విశ్వేశ్వరరావు బంధువుల ఇంటిలోని శుభకార్యానికి కాగా వెలుతూ రోడ్డు ప్రమాదానికి గురి అయ్యారు.

వల్బాపూర్‌లో ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



వీణవంక, సెప్టెంబర్ 17,(తెలంగాణ వాణి ప్రతినిధి)
వల్బాపూర్: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను వల్బాపూర్ బస్టాండ్ ఆవరణలో బీజేపీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోదీ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేశ అభివృద్ధి, ప్రగతి, ప్రతిష్ఠ కోసం ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ప్రస్తావించారు. మోదీకి వల్బాపూర్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సంపూర్ణ ఆరోగ్యంతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీజేపీ వీణవంక మండల యువమోర్చా అధ్యక్షుడు గండు హరికృష్ణ యాదవ్, బీజేపీ సీనియర్ నాయకులు మారముళ్ల కొమురయ్య, దొమ్మటి రాజమల్లు, పోతరాజు మహేందర్, బుర్ర కుమార్, ఎట్టెపు మహేష్, పల్లెవేన కుమారస్వామి, ఉడుత సదయ్య, ఊకంటి సత్యనారాయణ, జీడి రాజు, పల్లెవేన అనిల్, వీరబోయిన సతీష్, కొంగల బక్కయ్య, ఊకంటి ఈశ్వరాచారి, పల్లెవేన సాగర్, పల్లెవేన రాజ్‌కుమార్, పల్లెవేన ఉపేందర్ పాల్గొన్నారు.

స్తంభంపల్లిలో గీత కార్మికుల లైసెన్స్ దరఖాస్తుల ప్రత్యక్ష పరిశీలన



వెల్గటూర్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి)
వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గీత పారిశ్రామిక సహకార సంఘం పరిధిలో గీత వృత్తి నిర్వహణలో భాగంగా నూతనంగా లైసెన్స్ కార్డ్ మంజూరు చేయడానికి ఎక్సైజ్ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం ఎక్సైజ్ ఎస్ఐ ఎం.ఎ. జమీల్ మరియు కానిస్టేబుల్ వి. మహేష్ స్వయంగా పాల్గొని పరిశీలించారు. నూతనంగా లైసెన్స్ పొందే గీత కార్మికుడి చేత తాటి చెట్టు ఎక్కించి, అతని వృత్తి నైపుణ్యాన్ని మరియు భద్రతా ప్రమాణాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. గీత వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న కార్మికులకు ప్రభుత్వం నుండి అందాల్సిన అన్ని రకాల సంక్షేమ ఫలాలు, గుర్తింపు కార్డులను త్వరితగతిన అందజేసేందుకే ఈ క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ పరిశీలన అనంతరం నిబంధనల ప్రకారం అర్హులైన కార్మికులకు లైసెన్స్ కార్డులు జారీ చేస్తామని ఎక్సైజ్ సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గీత పారిశ్రామిక సహకార సంఘం ప్రతినిధులు, స్థానిక గీత కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు



వనపర్తి: సెప్టెంబర్ 17, (తెలంగాణ వాణి ప్రతినిధి)
వనపర్తి బిజెపి మండల అధ్యక్షులు సందా వెంకటేష్ ఆధ్వర్యంలో వనపర్తి మండలంలోని మెంటేపల్లి కడుకుంట్ల చీమన గుంటపల్లి గ్రామంలో ఘనంగా నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు జరిగాయి. నవభారత సృష్టికర్త మాతృభూమి ఖ్యాతి కోసం అహర్నిశలు పాటుపడుతున్న గొప్ప దేశభక్తుడు విశ్వ గురువు భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి పాలా భిషేకాలు చేస్తూ జన్మదినం సంబరాన్ని పురస్కరించుకొని భా రతీయ జనతా పార్టీ ఘనంగా వేడుకలు చేయడం జరిగింది. అనంతరం సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినత్సావాన్ని జాతీయ జెండా ఎగరవేసి ఘనంగా వేడు కలు జరుపుకోవడం జరి గింది.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వాకిటి సుదర్శన్, యువమోర్చా మండల అధ్యక్షులు లవ కుమార్ రెడ్డి, కిషన్ మోర్చా మండల అధ్యక్షులు నీలం రాములు,బిజెపి వార్డు నెంబర్ నీలం లక్ష్మి, మాజీ సర్పంచి దేవన్న,మాజీ వార్డు నెంబర్ సాయిలు, నాగేంద్రం, హనుమంతు, వాకిటి నీలేందర్, మధుసూదన్ రెడ్డి, కుమార్ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శుక్రవారం , సెప్టెంబర్ 18 , 2026

ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



జమ్మికుంట, సెప్టెంబర్ 17,(తెలంగాణ వాణి ప్రతినిధి) :

జమ్మికుంట: గాండ్ల కుల ముద్దబిడ్డ, భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని గాండ్ల తిలకేశ్వర సంఘం ఆధ్వర్యంలో గురువారం జమ్మికుంటలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు పోతులూరి శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాండ్ల కుల మండల అధ్యక్షుడు పోతులూరి శ్రీశైలం మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న గాండ్ల కులస్తుల సంక్షేమానికి ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రముఖ దేవాలయాల్లో ధూప, దీప, నూనె టెండర్లను గాండ్ల కులస్తులకు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను విజ్ఞప్తి చేశారు. గాండ్ల కులస్తుల అభ్యున్నతి, సంక్షేమం కోసం ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు వెన్నంపల్లి విఠల్‌దాస్, మండల అధ్యక్షుడు పోతులూరి శ్రీశైలం, గాండ్ల కుల బాంధవులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నవ భారత నిర్మాత ప్రధాని నరేంద్ర మోదీ

- స్నేహ సొసైటీలో ప్రధాని పుట్టిన రోజు వేడుకలు..
- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ...



నిజామాబాద్ సెప్టెంబర్ 17: (తెలంగాణ వాణి ప్రతినిధి)

నవభారత నిర్మాత, దేశ ప్రగతి దార్శనికులు ప్రధాని నరేంద్ర మోదీ అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా స్పష్టం చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజును పురస్కరించుకొని నగరంలోని గంగస్థాన్లో గల స్నేహ సొసైటీలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... 13 సంవత్సరాలు సీఎంగా, 12 ఏళ్లు ప్రధానిగా సేవలందిస్తూ దేశాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్తున్నారన్నారు. ప్రపంచంలోనే దేశాన్ని విశ్వ గురువుగా నిలబెడుతున్నారని కొనియాడారు. అన్నివర్గాల ప్రజలకు సమ న్యాయం చేస్తూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రతి ఒక్కరూ " ఆశీర్వాద దీపం" కూడా వెలిగించారన్నారు. ప్రజాసేవ కోసం ఆయన జీవితం అంకితం చేశారని తెలిపారు. సెప్టెంబర్ 17కు ప్రత్యేక స్థానం ఉందని, ప్రధాని మోడీ పుట్టిన రోజుతో పాటు తెలంగాణ విమోచన దినం, విశ్వ కర్మ జయంతి కూడా ఉందని గుర్తుచేశారు. నిజాం రాచరిక పాలన నుంచి విముక్తి పొందిన రోజన్నారు. ప్రధాని పుట్టిన రోజును పురస్కరించుకొని స్నేహ సొసైటీ లోని విద్యార్థులతో కలిసి వేడుకలు నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. అంతకుముందు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ, నాయకులు మారావార్ కృష్ణ, బాబీ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



స్తంభంపల్లిలో గీత కార్మికుల లైసెన్స్ దరఖాస్తుల ప్రత్యక్ష పరిశీలన



వెల్గటూర్, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి)

వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గీత పారిశ్రామిక సహకార సంఘం పరిధిలో గీత వృత్తి నిర్వహణలో భాగంగా నూతనంగా లైసెన్స్ కార్డ్ మంజూరు చేయడానికి ఎక్సైజ్ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం ఎక్సైజ్ ఎస్ఐ ఎం.ఎ. జమీల్ మరియు కానిస్టేబుల్ వి. మహేష్ స్వయంగా పాల్గొని పరిశీలించారు. నూతనంగా లైసెన్స్ పొందే గీత కార్మికుడి చేత తాటి చెట్టు ఎక్కించి, అతని వృత్తి నైపుణ్యాన్ని మరియు భద్రతా ప్రమాణాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. గీత వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న కార్మికులకు ప్రభుత్వం నుండి అందాల్సిన అన్ని రకాల సంక్షేమ ఫలాలు, గుర్తింపు కార్డులను త్వరితగతిన అందజేసేందుకే ఈ క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ పరిశీలన అనంతరం నిబంధనల ప్రకారం అర్హులైన కార్మికులకు లైసెన్స్ కార్డులు జారీ చేస్తామని ఎక్సైజ్ సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గీత పారిశ్రామిక సహకార సంఘం ప్రతినిధులు, స్థానిక గీత కార్మికులు పాల్గొన్నారు.

గాయత్రి కళాశాలకు విద్యార్థులకు ఎంబిబిఎస్‌లో సీట్లు



పెద్దపల్లి, సెప్టెంబర్, 17 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)

ఆల్ ఇండియా మెడికల్ కౌన్సిల్ ఫేస్ టు ద్వారా రాష్ట్రస్థాయిలో పి. బాలాజీ 1326 పి. సింధు 2889 ర్యాంకులతో ఎంబిబిఎస్ సీట్లు సాధించి పెద్దపల్లి పట్టణం లోని గాయత్రి జూనియర్ కళాశాల కీర్తి ప్రతిష్టలు ఎగరవేశారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులను ప్రశంసించారు. రానున్న రోజుల్లో విద్యతో పాటుగా వైద్యరంగంలో ఉత్తమ సేవలు అందించాలని వారు విద్యార్థులను అభినందించారు. గాయత్రి జూనియర్ కళాశాలలో సాధారణమైనటువంటి విద్యార్థులను అత్యున్నతమైన టువంటి వైద్య సేవలు అందించేటువంటి మహోన్నతమైన స్థాయికి తీర్చిదిద్ద గలిగామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా బాలాజీ, సింధు లు మాట్లాడుతూ కళాశాలలో అధ్యాపకులు చూపించినటువంటి మెలకువలు, సూచనలు వల్ల ఈరోజు ఎంబిబిఎస్ లో చక్కటి సీట్ సంపాదించామని ఆనందం వ్యక్తం చేశారు. ఎంబిబిఎస్ లో ర్యాంక్ సంపాదించినందుకు గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సురేష్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

నాగారంలో ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు

రక్తదానంతో చాటిన సేవా నిరతి



నాగారం సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి)

భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నాగారం మున్సిపాలిటీ 5వ డివిజన్‌లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు వేడుకలను అత్యంత అంబరాన్నంటేలా నిర్వహించారు. కేక్ కటింగ్‌లతో పాటు సమాజ సేవలో భాగంగా ఏర్పాటు చేసిన భారీ రక్తదాన శిబిరం ఈ వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

సందడిగా కేక్ కటింగ్.. 76 మంది రక్తదానం!

కార్యక్రమంలో భాగంగా స్థానిక నాయకులు, కార్యకర్తల సమక్షంలో ప్రధాని మోదీ జన్మదిన కేక్ కట్ చేసి, ఒకరికొకరు తీపి తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. యువత, కార్యకర్తలు పోటీపడి ముందుకు వచ్చి ఏకంగా



76 మంది రక్తదానం చేసి తమ ఉదారతను చాటుకున్నారు.

విశ్వగురువుగా భారత్

ఏనుగు సుదర్శన్ రెడ్డి, కొంపల్లి మోహన్ రెడ్డి

ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన మేడ్చల్ నియోజకవర్గ అసెంబ్లీ పోటీ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి, భాజపా నేత కొంపల్లి మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. "నరేంద్ర మోదీ గారు 13 ఏళ్లు ముఖ్యమంత్రిగా, దాదాపు 12 ఏళ్లుగా దేశ ప్రధానిగా అందిస్తున్న సేవలు అమోఘం" అని కొనియాడారు. వారి దృఢమైన నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే విశ్వగురువుగా ఎదుగుతోందని హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఆయన నాయకత్వంలో దేశం మరింత ప్రగతి పథంలో పయనించాలని ఆకాంక్షించడమే కాకుండా, భారత వికాసంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు వెంకట్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, ముఖ్య నాయకులు, పదాధికారులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

ఘనంగా ఆశీర్వాద దీపం

ప్రధాని జన్మదిన వేడుకల్లో కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు



కరీంనగర్, సెప్టెంబర్ 17 (తెలంగాణవాణి ప్రతినిధి)

ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో 50వ డివిజన్‌లో గురువారం రాత్రి 'ఆశీర్వాద దీపం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డివిజన్ కార్పొరేటర్, బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని రాత్రి 7 గంటలకు దీపాన్ని వెలిగించారు. ప్రధాని మోదీ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, దేశాభివృద్ధికి ఆయన సేవలు కొనసాగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ప్రవీణ్‌రావు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోదీ జన్మదినం సందర్భంగా సత్యసాయి ఆశ్రమంలో సేవా కార్యక్రమం





కొత్తగూడెం, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినం సందర్భంగా బీజేపీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్ ఆధ్వర్యంలో సత్యసాయి ఆశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమంలోని వారికి పండ్లు పంపిణీ చేసి, అనంతరం ఆశీర్వాద దీపం వెలిగించి మోదీ ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో ఉండాలని ప్రార్థించారు.

కార్యక్రమంలో చంద్రగిరి రమేష్, కళ్యాణ్‌కర్ రాజశేఖర్, నోముల రమేష్, కనుకుంట్ల రాజమొగిలి, శ్రీనివాస్, రాయుడు నాగేశ్వరరావు, కొత్తూరు శ్రీనివాస్, కొయ్యడ శ్రీనివాస్, బొండుగుల యామిని, గూడా విజయ, భూక్యా పూర్ణ, నిదానపల్లి అలివేలు, హాసిని, భాస్కర్ గౌడ్, గిరి, రవి తదితర నాయకులు, కార్యకర్తలు, మోదీ అభిమానులు పాల్గొన్నారు.

కొత్తగూడెం డిపో నుంచి శ్రీకాకుళం, అమలాపురం, నర్సాపురానికి నూతన బస్సు సర్వీసులు

కొత్తగూడెం, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి):

ప్రయాణికుల సౌకర్యార్థం కొత్తగూడెం ఆర్టీసీ డిపో నుంచి శ్రీకాకుళం, అమలాపురం, నర్సాపురం పట్టణాలకు నూతన సూపర్ లగ్జరీ బస్సు సర్వీసులను ప్రారంభించినట్లు డిపో మేనేజర్ శ్రీమతి యు. రాజ్యలక్ష్మి తెలిపారు. సెప్టెంబర్ 17 నుంచి ఈ సర్వీసులు అందుబాటులోకి వచ్చినట్లు పేర్కొన్నారు.

శ్రీకాకుళం సర్వీస్: భద్రాచలం నుంచి సాయంత్రం 5.15 గంటలకు బయలుదేరి, కొత్తగూడెం బస్టాండ్ నుంచి 6.30 గంటలకు బయలుదేరుతుంది. సత్తుపల్లి, అశ్వారావుపేట, రాజమండ్రి, విశాఖపట్నం మీదుగా శ్రీకాకుళం ఉదయం 6.30 గంటలకు చేరుకుంటుంది. రిజర్వేషన్ నంబర్లు 8964--8965.

అమలాపురం సర్వీస్: పాల్వంచ నుంచి మధ్యాహ్నం 1.30 గంటలకు, కొత్తగూడెం నుంచి 2.15 గంటలకు బయలుదేరి సత్తుపల్లి, అశ్వారావుపేట, రాజమండ్రి, రావులపాలెం మీదుగా రాత్రి 9.30 గంటలకు అమలాపురం చేరుకుంటుంది. రిజర్వేషన్ నంబర్లు 8960--8961.

నర్సాపురం సర్వీస్: కొత్తగూడెం నుంచి మధ్యాహ్నం 3 గంటలకు



బయలుదేరి సత్తుపల్లి, అశ్వారావుపేట, కొయ్యలగూడెం, తాడేపల్లిగూడెం, తణుకు మీదుగా రాత్రి 10 గంటలకు నర్సాపురం చేరుకుంటుంది. రిజర్వేషన్ నంబర్లు 8966--8967

అదేవిధంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని గుంటూరుకు అదనంగా డీలక్స్ సర్వీసులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. ప్రయాణికులు నూతన సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

అరెస్ట్ చేసి చేతులు దులుపుకోవడం కాదు



హమారా ప్రసాద్ పై ఉపా చట్టం నమోదు చేయాలి

జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

కొత్తగూడెం, సెప్టెంబర్ 17 (తెలంగాణ వాణి)

హమారా ప్రసాద్ ను తూతూ మంత్రంగా అరెస్ట్ చేసి చేతులు దులుపుకోవడం కాదని,అతనిపై ఉపా చట్టం కింద కేసు నమోదు చేయాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ఫంక్షన్ హాల్ నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి అంబేద్కర్‌ని ప్రపంచమంతా మేధావిగా గుర్తించి ఆయన జయంతిని వరల్డ్ నాలెడ్జి డేగా ప్రకటిస్తే అటువంటి మహనీయుడిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ,అంబేద్కర్ పై కల్పిత నాయకుడు పుస్తకాన్ని 18వ తేదీన ఆవిష్కరణ చేస్తానని ప్రకటించిన హమారా ప్రసాద పై గత కొంతకాలంగా తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో అంబేద్కర్ వాదులు రాజకీయ పార్టీల నాయకులు పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసినా ప్రభుత్వం ముందే అరెస్టు చేయకపోవడం వల్ల సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో కల్పిత నాయకుడు పుస్తక ఆవిష్కరణకు పూనుకున్నాడని,ప్రభుత్వ అండదండలు లేకుండానే ఇంత సాహసానికి పూనుకున్నాడా అని ప్రశ్నించారు. ఇన్ని రోజులు అరెస్ట్ చేయకుండా ఇప్పుడు ప్రభుత్వం అరెస్ట్ చేయడం కాదని అతనిపై ఊపా చట్టం కింద కేసు నమోదు చేసి బెయిల్ రాకుండా చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ పై హమారా ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంటుందని ప్రశ్నించారు. ఆర్ఎస్ఎస్,బీజేపీ మతోన్మాదులు హమారా ప్రసాద్ తో అంబేద్కర్ కు వ్యతిరేకంగా మాట్లాడిస్తుంది వాస్తవం కదా అని నిలదీశారు.నిజంగా బీజేపీ వారికి సంబంధం లేకపోతే హమారా ప్రసాద్ అంశంపై మౌనంగా ఎందుకు ఉంటున్నారు. బహుజన సమాజానికి సమాధానం చెప్పాలన్నారు.అంబేద్కర్ జీవించి ఉంటే గాడ్సే గాంధీని కాల్చిన విధంగా తాను అంబేద్కర్ ను చంపేవాడిని అని వ్యాఖ్యలు చేసినా ప్రభుత్వం ఎందుకు ఊపా చట్టం కింద కేసు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు.జైభీమ్ రావ్ భారత్ పార్టీ ప్రజా సంఘాల నుండి వస్తున్న వ్యతిరేకతతో ప్రభుత్వం అరెస్ట్ చేసినట్లు సమాచారం ఉందని అరెస్ట్ చేసిన హమారా ప్రసాద్ కు బెయిల్ రాకుండా కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,కిరణ్,శంకర్ పాల్గొన్నారు.